సాక్షి సంగారెడ్డి

గురువారం । 15 । ఫిబ్రవరి । 2024



మంజీర నది నుంచి బోనాలతో ఆలయానికి తరలి వస్తున్న భక్తులు



పంచవటి క్షేత్రం..
భక్త జనసంద్రం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రాఘవాపూర్-హుమ్నాపూర్ గ్రామాల శివారులోని పంచవటి క్షేత్రం భక్త జనసంద్రంగా మారింది. బుధవారం వసంత పంచమిని పురస్కరించుకుని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్షేత్రంలో వెలసిన శారదాదేవితో పాటు సూర్యభగవానుడు, వేంకటేశ్వర స్వామి, సాయిబాబాను దర్శించుకున్నారు. మంజీర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగాదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి కాశీనాథ్‌బాబా, ఆలయ అర్చకులు అమ్మవారికి పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో వచ్చి శారదాదేవికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాగారెడ్డి మెమోరియల్ ట్రస్టు జహీరాబాద్ తరఫున అక్షరాభ్యాసంకు సంబంధించిన కిట్లను డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి అందజేశారు. ఆయన వెంట పురుషోత్తంరెడ్డి, శివాజీ పాటిల్, మోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, అప్సర్ దిల్‌ధార్ ఉన్నారు.



మంజీర నది వద్ద గంగాదేవికి హారతి ఇస్తున్న మహిళలు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న పోషకులు

న్యూస్‌రీల్

ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



మాట్లాడుతున్న డీఆర్డీఓ జ్యోతి

ఝరాసంగం(జహీరాబాద్): డీఆర్‌డీఓ జ్యోతి బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఝరాసంగం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం కేతకీ సంగమేశ్వర ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మారుతి విఠోభా, ఏపీఓ రాజ్‌కుమార్, ఏపీఎం బాలక్రిష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

డీఎస్పీ రవీందర్‌రెడ్డి



డీఎస్పీ రవీందర్‌రెడ్డితో సీఐలు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డీఎస్పీగా రవీందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. డీటీసీ(డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్)లో డీఎస్పీగా విధులు నిర్వర్తించిన ఈయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ విధులు నిర్వర్తించిన పురుషోత్తంరెడ్డి మల్కాజిగిరి ఏసీపీగా వెళ్లారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. చోరీల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను అన్నిచోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షణలో ముందుంటానని తెలిపారు. అనంతరం సీఐ ప్రవీణ్‌రెడ్డి, ట్రాఫిక్ రామకృష్ణారెడ్డి, బీడీఎల్ సీఐ రవీందర్, జిన్నారం, గుమ్మడిదల సీఐలు, సబ్ డివిజన్ ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి టౌన్: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి తెలిపారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వాటిని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈమె బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సంధ్యారాణి కరీంనగర్‌కు బదిలీ అయ్యారు. లలితకుమారి గతంలో వికారాబాద్ జిల్లాలో పనిచేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జహీరాబాద్ టౌన్: మండలంలోని సత్వార్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని మన్నాపూర్ ట్రాన్స్‌కో ఏఈ సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సత్వార్, చిరాగ్‌పల్లి, బూచినెల్లి, బుర్దిపాడ్ గ్రామాల్లో కరెంట్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధ్యతల స్వీకరణ



జెడ్పీ సీఈఓతో ఉద్యోగులు

సంగారెడ్డి/ సంగారెడ్డి టౌన్: జెడ్పీ సీఈఓగా జానకిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సింలు, రాహుల్, సాయిలు, జలాల్, రమేష్, బస్వరాజ్ పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి..

జిల్లా పంచాయతీ అధికారిగా సాయిబాబా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సురేష్ మోహన్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. సాయిబాబా ఇంతకుముందు మెదక్ జిల్లాలో విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గృహజ్యోతికి కసరత్తు

- ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల గుర్తింపు
- వివరాలు సేకరిస్తున్న అధికారులు
- నేటితో ముగియనున్న గడువు
- ఇంకా పూర్తికాని ప్రక్రియ



కొండాపూర్(సంగారెడ్డి): గృహజ్యోతి పథకం అమలుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు సిద్ధమవుతోంది. లబ్ధిదారుల ఎంపికకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తోంది. క్షేత్రస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరిస్తుంది. అర్హుల వివరాలను ఈ నెల 15లోగా సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యం విధించారు. విద్యుత్ శాఖ సిబ్బంది లైన్‌మెన్లు, బిల్లింగ్ సిబ్బంది ఇంటింటికీ వెళుతున్నారు. మీటర్ ఎవరి పేరుతో ఉంది.. నెలనెలా ఎన్ని యూనిట్లు వాడుతున్నారు.. ఆధార్ కార్డు, పాత రేషన్ కార్డుల వివరాలను ఐఆర్ మెషీన్‌లో అప్ లోడ్ చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 5.18 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్నవే ఎక్కువ. విద్యుత్ అధికారుల లెక్కల ప్రకారం 3.78లక్షల కనెక్షన్లు ఉన్నాయి. వీరందరికీ గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. ప్రారంభంలో బిల్లులు నమోదు చేసే సిబ్బందితోనే ప్రత్యేకంగా యాప్‌లో నమోదు చేయించారు. బిల్లుల నమోదులో జాప్యం కావడంతో పాటు నమోదుకు సిబ్బంది నిరాకరించడంతో ప్రస్తుతం విద్యుత్ శాఖ పరిధిలోని సిబ్బందితో మరో యాప్ ద్వారా నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 15వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు ఉండడంతో గ్రామాలు, పట్టణాలలో లైన్‌మన్లు గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్నారు. ఇప్పటివరకు 1.60 లక్షల మీటర్లకు సంబంధించి వినియోగదారుల వివరాలు నమోదు చేశారు. ఇంకా 2.18 లక్షల మీటర్ల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. మీటరు ఎవరి పేరు మీద ఉంది.. వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ తదితర వివరాలను అప్‌లోడ్ చేస్తున్నారు. అదేవిధంగా ఇళ్లలో అద్దెకు ఉండే వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు విడుదల చేయగానే వెంటనే ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. వివరాల సేకరణకు గడువు నేటితో పూర్తవుతుండటంతో కొందరు వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అందరి వివరాలు తప్పక సేకరిస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.

తెల్లరేషన్ కార్డులు ఉంటేనే..

తెల్లరేషన్ కార్డులు ఉన్నవారు మాత్రమే గృహజ్యోతి పథకానికి అర్హులు. విద్యుత్ శాఖకు ఇచ్చిన యాప్‌లో ఆధార్, రేషన్ కార్డు నంబర్లతో పాటు కరెంట్ మీటర్ బిల్, మొబైల్ నంబర్, ప్రజాపాలన రశీదు నంబర్ ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఇందులో ఏది లేకపోయినా యాప్‌లో వివరాలు నమోదు కావడం లేదు.



వినియోగదారుల వివరాలు సేకరిస్తున్న విద్యుత్ అధికారులు

వివరాలు సేకరిస్తున్నాం



ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం అమలులో భాగంగా జిల్లాలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నాం. ఇప్పటివరకు 1.60 లక్షల వినియోగదారుల వివరాలు సేకరించాం. ఇంకా 2.18 లక్షల కనెక్షన్ల వివరాలు సేకరించాల్సి ఉంది. వినియోగదారులు దరఖాస్తు చేయడానికి ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు. అధికారులు బిల్లులు ఇచ్చే సమయంలో మీ ఇంటి వద్దకే వచ్చి వివరాలు తీసుకుంటారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరి వివరాలు సేకరిస్తాం.

– మాధవరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ

పరిశ్రమల్లో నిబంధనలు పాటించండి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



గాయపడిన కార్మికుడితో మాట్లాడుతున్న మంత్రి దామోదర

పటాన్‌చెరు టౌన్: పరిశ్రమల్లో నిబంధనలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా యాజమాన్యం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. మంగళవారం సీఎంహెచ్ పరిశ్రమలో జరిగిన రియాక్టర్ బ్లాస్టింగ్‌లో ఐదుగురు గాయపడగా, పక్కనే ఉన్న వనమాలి పరిశ్రమలో 28 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో ఒకరు మృతి చెందగా, ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. మరొకరు 70 శాతం కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. బుధవారం పటాన్‌చెరు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడిని మంత్రి దామోదర పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతీ కార్మికుడిని కాపాడుకునే బాధ్యత పరిశ్రమల యాజమాన్యంపై ఉందని చెప్పారు. ప్రమాదాలు జరిగినప్పుడు త్వరితగతిన సాయం అందించేందుకు అవసరమైతే ప్రభుత్వం తరఫున రెండు అంబులెన్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ క్రాంతి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, జేసీ మాధురి, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐలు ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అవినాష్‌గౌడ్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు



మాట్లాడుతున్న ప్రభాకర్ రావు

సంగారెడ్డి టౌన్ : జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కోర్టులో ఆయన మాట్లాడుతూ మార్చి 9న లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ లో నిర్వహించిన లోకదాలత్ లో 14,107 కేసులు పరిష్కరించామని, రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా కోర్టు 15వ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో జడ్జిలు సుదర్శన్, సునీత రవీంద్రారెడ్డి, కృష్ణార్జున, హనుమంత రావు, లావణ్య పాల్గొన్నారు.

సార్లు.. ఎవరూ రాలే!



ఆందోళన చేస్తున్న రైతులు

- తహసీల్దార్ కార్యాలయంలో కానరాని అధికారులు
- రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతుల పడిగాపులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఎప్పుడు వస్తున్నారో.. ఏ సమయంలో పోతున్నారో తెలియడం లేదు. మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయంలో ఒక్క అధికారి కూడా కనిపించడం లేదు. బుధవారం రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసిన రైతులు కార్యాలయానికి వచ్చారు. గంటలతరబడి ఎదురుచూసినా అధికారులు రాలేదు. దీంతో ఆగ్రహించిన రైతులు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఇటీవల తహసీల్దార్ సంధ్య బదిలీ కావడంతో కార్యాలయానికి రాలేదు. డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు కూడా గైర్హాజరయ్యారు. కనీసం కంప్యూటర్ ఆపరేటర్లు సైతం రాకపోవడంతో అధికారులు వస్తారో రారో చెప్పేవారు లేని పరిస్థితి నెలకొంది. విషయంపై ఆరా తీయగా సిబ్బంది అంతా సెలవులో ఉన్నట్లు తెలిసింది. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు అక్కడకు చేరుకున్నారు. అధికారులు గైర్హాజరుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆర్ఐ శ్రీనివాసులును ఫోన్లో సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

అమర జవాన్లకు నివాళి



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ సైనికులు

సంగారెడ్డి టౌన్ : జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉగ్రదాడి జరిగి నేటికి ఐదేళ్లు పూర్తయ్యింది. ఆ ఘటనలో అమరులైన జవాన్లకు బుధవారం పట్టణంలోని మాజీ సైనికులు నివాళి అర్పించారు. క్యాండీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం జవాన్లు చేసిన త్యాగం మరువలేనిదని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సభ్యులు కిష్టయ్య, మైఖేల్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.




రోడ్డును చూపుతున్న నాయకులు

ప్రభుత్వ భూమిలో అక్రమంగా రోడ్డు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని 1002 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారని బుధవారం స్థానిక నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా నరేష్, ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, రమేశ్ మాట్లాడుతూ.. ఊట్ల గ్రామశివారులోని ఫాంహౌజ్‌లకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణాన్ని తొలగించాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూములను కాపాడేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

వైకుంఠపురంలో కల్యాణోత్సవం

పట్టణ శివారులోని వైకుంఠపురం ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. - సంగారెడ్డి టౌన్



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

క్రీడలకు సర్కార్ ప్రోత్సాహం



కబడ్డీ క్రీడాకారులతో కాటా సుధారాణి

పటాన్‌చెరు: క్రీడలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాటా సుధారాణి అన్నారు. బుధవారం మండల పరిధి ముత్తంగిలో సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన జెర్సీ, షూస్‌ను కబడ్డీ క్రీడాకారులకు ఆమె అందించారు. ఈ జట్టు సూర్యాపేట జిల్లాలో 16వ తేదీ నుంచి 19 వరకు జరగబోయే 33వ సబ్ జూనియర్ రాష్ట్ర కబడ్డీ పోటీల్లో సంగారెడ్డి జిల్లా పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ముక్తార్ జానీ, సెక్రటరీ అనంతరెడ్డి, ఎల్లయ్య, నరేందర్, శ్రీనివాస్ గౌడ్, శివయ్య, విఠల్, ఎంపీటీసీ గోపాల్, సందీప్ యాదవ్, భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిషేధిత పేలుడు పదార్థాలు స్వాధీనం



పేలుడు పదార్థాలతో పోలీసులు

కోహెడ(హుస్నాబాద్): అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, ఎస్సై తిరుపతి తెలిపారు. మండల శివారులో నూతనంగా నిర్మాణంలో ఉన్న వెంచర్‌లోని ట్రాక్టర్‌లో పేలుడు పదార్థాలు 97 జిలెటిన్ స్టిక్స్, 100 డిటోనేటర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నిషేధిత పేలుడు పదార్థాలు కరీంనగర్‌కి చెందిన ఓర్సు సమ్మయ్యకి చెందినవిగా గుర్తించామన్నారు. సదరు వ్యక్తి పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం సీఐ కిరణ్ మాట్లాడుతూ.. సర్కిల్ వ్యాప్తంగా అక్రమ కార్యక్రమాలపై నిఘా పెంచామని, ఎవరైనా పేలుడు పదార్థాలు రవాణ చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అనర్హులకు యోగా సర్టిఫికెట్లు

చర్యలు తీసుకోవాలంటున్న యోగా గురువులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అనర్హులకు యోగా సర్టిఫికెట్లు ఇవ్వడం సరికాదని పలువురు యోగా గురువులు బుధవారం ఒక ప్రకటనలో వాపోయారు. కరోనా మహమ్మారి ప్రభావం, రకరకాల కాలుష్యాలతో పెరుగుతున్న అనారోగ్యాల వల్ల యోగా విద్యకు, టీచర్లకు డిమాండ్ పెరుగుతోందని పేర్కొన్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు యోగా గురువులు అనర్హులకు యోగా సర్టిఫికెట్లు అందిస్తున్నారని తెలిపారు. ఒక అసిస్టెంట్ టీచర్ సర్టిఫికెట్‌కు రూ.5,000 చొప్పున వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా.. అనర్హులకు సర్టిఫికెట్లు అందిన విషయం నిజమే అన్నారు. దీనికి కొందరు సహకరించినట్లు తెలిపారు. అనర్హులకు యోగా సర్టిఫికెట్లు అందించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్యాస్ సిలిండర్‌లో మంటలు

దంపతులకు తీవ్ర గాయాలు



గదిలో నుంచి వస్తున్న మంటలు

జహీరాబాద్: గ్యాస్ సిలిండర్ మంటలు అంటుకొని దంపతులకు గాయాలు అయ్యాయి. ఈ ఘటన జహీరాబాద్ పట్టణంలోని ఎస్‌బీహెచ్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కాలనీకి చెందిన డి.బసంత్‌రెడ్డి కొత్త సిలిండర్ పెట్టి ఆన్‌చేసిన వెంటనే మంటలు అంటుకున్నాయి. పక్కనే ఉన్న భార్య లక్ష్మి భర్తను కాపాడే ప్రయత్నంలో ఆమెకు నిప్పంటుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ గాయపడ్డారు. వీరిని జహీరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి వైద్యం అందించి, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. మంటలు గది మొత్తం వ్యాపించడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ అధికారులు, సిబ్బంది జి.నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, యూనస్, అశోక్ ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది సైతం చేరుకొని వివరాలు సేకరించారు.



ఎత్తు బంగారం తూకం వేసుకుంటున్న భక్తులు



లారీ నుంచి బెల్లం దిగుమతి చేస్తున్న కార్మికులు

సై సై మేడారం జాతర

ప్రతీ రెండేళ్లకొకసారి జరిగే మేడారం జాతరకు భక్తులు బయలుదేరుతున్నారు. సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం (బెల్లం) తూకం వేసి అడవి తల్లులను దర్శించుకునేందుకు పయనమయ్యారు. కోరిన కోర్కెలు తీర్చాలని చిన్నాపెద్ద అనే తారతమ్యం లేకుండా వన దేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. బెల్లం కొనుగోళ్లతో మార్కెట్‌లోని దుకాణాలు కళకళలాడుతున్నాయి.

– హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలోని ప్రతీ దుకాణం ఎదుట బెల్లం కాంటాలు దర్శనం ఇస్తున్నాయి. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మేడారంలో నేటి నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. అమ్మవార్లకు బుధ, శుక్రవారం ఇష్టమైన వారాలు కావడంతో భక్తులు నిలువెత్తు బంగారాన్ని ఈ వారాల్లోనే భక్తులు ఎక్కువగా సమర్పిస్తారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మేడారంలో వనదేవతలు సమ్మక్క సారలమ్మల మండమెలిగే పండుగ ఘనంగా ప్రారంభమైంది. 21వ తేదీ నుంచి 24 వరకు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.

గ్రామాల్లోనూ అమ్మవార్ల గద్దెలు

మేడారంలో కాకుండా గ్రామాల్లోనూ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మేడారానికి వెళ్లని భక్తులు మొదట ఇంటి వద్ద పూజలు చేస్తారు. అనంతరం బెల్లంను పంచి, మరుసటి రోజు అమ్మవార్లకు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. చాలా మంది భక్తులు నిలువెత్తు బంగారంలో సగం బెల్లం, సగం చక్కరతో తూకం వేసుకుంటున్నారు. ఎందుకంటే బెల్లంతో ఎలాంటి ఉపయోగం ఉండదని, చక్కరతో తీపి పదార్థాలు చేసుకోవచ్చని భక్తుల అభిప్రాయం. బెల్లం కిలోకు రూ.37 ఉంటే, చక్కర కిలో రూ.38 ధరలో పెద్దగా తేడా లేకపోవడంతో సగం బెల్లం, సగం చక్కెర తూకం వేసుకుంటున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి బెల్లం

జాతర సందర్భంగా బెల్లం రూ.లక్షల్లో అమ్ముడుపోతుంది. వ్యాపారులు బెల్లంను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. పూణే, లాథూర్, నాందేడ్‌ల నుంచి లారీల కొద్ది బెల్లంను దిగుమతి చేసుకుంటున్నారు. ఇప్పటికే పది లారీల బెల్లం దిగుమతి అయిందని, జాతర ముగిసే వరకు మరో 20 లారీల వరకు బెల్లం దిగుమతి అయ్యే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఇదే అదనుగా సారా తయారీకి ఈ బెల్లంను తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఎక్సైజ్ అధికారులు బెల్లం వ్యాపారుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. భక్తులకు కాకుండా సారా తయారీ చేసే వారికి బెల్లం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే కొంత మంది బెల్లం వ్యాపారులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

అడవి తల్లుల జాతరకు వేళాయే

- మేడారం వైపు భక్తుల పయనం
- గ్రామాల్లో సైతం సిద్ధం చేస్తున్న గద్దెలు
- సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం
- లారీల కొద్ది బెల్లం దిగుమతి

నిలువెత్తు బంగారం ఇస్తా..



అడవి దేవతలైన సమ్మక్క సారలమ్మలు శక్తి వంతమైన దేవతలు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి ప్రతీ జాతరకు నిలువెత్తు బంగారం ఇస్తా. ఈసారి మా పాప నిలువెత్తు బంగారం ఇస్తానని మొక్కుకున్నాను. తనతో పాటు మా పాప ఎత్తు బంగారం తూకం వేసి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నాను. ప్రతీ జాతరకు మేడారానికి వెళ్లి అమ్మవార్లను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుంటా. – రేఖ, హుస్నాబాద్

పెళ్లి బస్సు, లారీ ఢీ

ఒకరు మృతి, 10 మందికి గాయాలు



లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను తీస్తున్న యువకులు

నిజాంపేట(మెదక్): బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, 10 మంది గాయాలయ్యాయి. ఈ ఘటన నిజాంపేట మండల కేంద్రం శివారులో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం పాలమాకుల గ్రామానికి చెందిన 20 మంది ఓ ప్రైవేట్ టూరిస్ట్ బస్సులో పెళ్లి నిమిత్తం మెదక్ వెళ్తున్నారు. అలాగే, ఓ లారీ సిద్దిపేట నుంచి రామాయంపేటకు వెళ్తోంది. రామాయంపేట, సిద్దిపేట మధ్య రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతుండగా, కల్వర్టు వద్ద ఇరుకుగా ఉన్న రహదారిపై వేగంగా వచ్చిన లారీ పెళ్లికి వెళ్తున్న బస్సును నిజాంపేట మండల కేంద్ర శివారులో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాలమాకుల గ్రామానికి చెందిన చేర్యాల లింగయ్య, ఆయన భార్య విజయలక్ష్మి, కూతురు లలిత, జయలక్ష్మి, ఎనిమిదేళ్ల మాన్య, డ్రైవర్లు శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్ తీవ్రంగా గాయపడ్డారు. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. లారీ ఢీకొట్టగానే బస్సు పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. వెంటనే గ్రామస్తులు, పోలీసులు క్షతగాత్రులను బయటకు తీసి చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇందులో తీవ్రంగా గాయపడ్డ లింగయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామాయంపేట సీఐ వెంకటేశ్, ఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి ఘటనాస్థలిని సందర్శించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలను చైతన్య పర్చాలి

సిద్దిపేట సీపీ అనురాధ



సీపీ అనురాధతో డీపీఆర్‌ఓ రవి, సాంస్కృతిక సారథి సభ్యులు

సిద్దిపేటకమాన్: ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహించాలని సిద్దిపేట సీపీ అనురాధ కళాబృందం సభ్యులకు సూచించారు. పోలీసు కమిషనర్ కార్యాలయంలో బుధవారం పోలీసు కళాబృందం, జిల్లా సాంస్కృతిక సారథి సభ్యులతో ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాల గురించి సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో మూఢనమ్మకాలు, భానమతి, సైబర్ నేరాలు, గృహ హింస, గంజాయి, మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, సామాజిక రుగ్మతల గురించి పోలీసు కళాబృందం, తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు కలిసి సమష్టిగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటలు, నాటకాల రూపంలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఆర్‌ఓ రవికుమార్, సాంస్కృతిక సారథి సభ్యులు రవి, భాస్కర్, రవీందర్‌రెడ్డి, తిరుమల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆపరేటర్ దారుణ హత్య

- మారణాయుధాలతో తలపై మోది
- కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లిలో ఘటన



ఘటనా స్థలాన్ని సందర్శించిన మెదక్ డీఎస్పీ, (ఇన్‌సెట్లో) మృతుడు నరేశ్

కొల్చారం(నర్సాపూర్): విద్యుత్ ఉప కేంద్రంలో పనిచేస్తున్న ఆపరేటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. కొల్చారం ఎస్‌ఐ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన కట్కూరి నరేశ్ (35) అంసాంపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో ఏడాది నుంచి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. షిఫ్టింగ్ పద్ధతిలో మంగళవారం ఉదయం విధుల్లో చేరాడు. ఉపకేంద్రం ద్వారా రాత్రి 12 గంటలకు త్రీఫేజ్ కరెంట్ సరఫరా కావాల్సి ఉండగా ఉదయం వరకు రాలేదు. ఉప కేంద్రానికి కొద్ది దూరంలో తండాకు చెందిన ఓ రైతు ఫోన్ చేసినా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఉదయం రైతు ఉప కేంద్రం గదిలోకి వెళ్లి చూడగా ఆపరేటర్ నరేశ్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఎస్‌ఐ, మెదక్ రూరల్ సీఐ కేశవులు, డీఎస్పీ ఫణీందర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై ఆరా తీయడంతోపాటు డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆనవాళ్ల కోసం వెతికారు. ఘటనపై డీఎస్పీ స్పందిస్తూ.. గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధాలతో తలపై బాది చంపి ఉంటారని తెలుస్తోందన్నారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు. నరేశ్ కొండగట్టు ముత్యంపేట నుంచి 15 ఏళ్ల క్రితం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన కోనింటి సుదర్శనం ఇంటికి ఇల్లరికం వచ్చాడని, ఇతడికి భార్య సులోచన, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అమర జవాన్ల సేవలు మరువలేనివి

కొవ్వొత్తులతో ఘన నివాళులు



గజ్వేల్‌రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

హుస్నాబాద్: పుల్వామా ఉగ్రవాదుల దాడిలో 42 మంది వీరమరణం పొందిన జవాన్లకు బుధవారం రాత్రి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. అంతకు ముందు మల్లె చెట్టు చౌరస్తా నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. జవాన్లను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశ సేవలో భాగస్వాములు కావాలని క్లబ్ నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు నూక సంపత్, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి శ్యాంసుందర్, కొండూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: అమరులైన జవాన్లకు పౌర సమాజం బుధవారం రాత్రి ఘనంగా నివాళులర్పించింది. పట్టణంలోని స్వామి వివేకానంద చౌరస్తా నుంచి ఇందిరాపార్కు చౌరస్తా మీదుగా తిరిగి అంబేడ్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులతో పాటు పట్టణ యువత, పౌర సమాజం సభ్యులు పాల్గొన్నారు.

శ్మశానంలో పసికందు

బిడ్డను వదిలించుకున్న అమ్మ



శ్మశానంలో దొరికిన పసిగుడ్డు

పుల్‌కల్ (అందోల్): పుట్టిన మగ బిడ్డకు ఉగ్గ పాలు పట్టాల్సిన ఆ తల్లి బిడ్డను శ్మశానవాటికలో పడేసి అమ్మ తనానికే మచ్చ తెచ్చింది. సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామ చివరన ఉన్న శ్మశాన వాటికలో బుధవారం తెల్లవారు జామున అటుగా వెళ్తున్న వారికి పసిగుడ్డు కేరింతలు వినిపించాయి. వెళ్లి చూసేసరికి మగ పసికందు మురికి బట్టల్లో కనిపించింది. గ్రామస్తులందరూ వచ్చి పసిగుడ్డును శుభ్రం చేశారు. అక్కడే ఉన్న ఓ మాతృమూర్తి తన పాలు పట్టించింది. వెంటనే జిల్లా అధికారులకు సమాచారం అందించారు. బిడ్డను పెంచుకుంటామని కొందరు మాతృమూర్తులు ముందు కొచ్చారు. కానీ నిబంధనల ప్రకారం శిశువును జిల్లా శిశు సంక్షేమ అధికారులు అంబులెన్స్‌లో సంగారెడ్డి శిశు విహార్‌కు తరలించారు.

అడవి పంది దాడిలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): అడవి పంది దాడిలో వ్యక్తి మృతి చెందిన ఘటన చిలప్‌చెడ్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అజ్జమర్రి గ్రామానికి చెందిన పన్యాల శంకరయ్య (59) పొలం చూసేందుకు వెళ్లగా అడవి పంది దాడి చేసింది. తీవ్ర గాయాలైన అతడిని స్థానికులు నర్సాపూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

బతుకుదెరువు కోసం వచ్చి..

పటాన్‌చెరు టౌన్: మొదటి అంతస్తు పైనుంచి పడి మేస్త్రీ మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఆసిఫ్ అలీ కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మాణిక్ లాల్ యాదవ్ (35) బతుకుదెరువు కోసం మూడేళ్ల కిందట పటాన్‌చెరు మండలం ఇంద్రేశంకు వచ్చి మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ మల్లికార్జున నగర్‌లో ఓ ఇంటిని నిర్మిస్తున్నారు. అయితే, గోవ కట్టలపై నిల్చొని పని చేస్తుండగా మొదటి అంతస్తు నుంచి జారి పడ్డాడు. తీవ్ర గాయాలైన అతడిని చికిత్స కోసం ఇస్నాపూర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి, అనంతరం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తీసుకురాగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

- టీఎస్‌ఈఈయూ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి
- విద్యుత్ ఎస్‌ఈ కార్యాలయంలో వినతి



ఎస్‌ఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెదక్ కలెక్టరేట్: ఆర్టిజెన్ నరేశ్‌ను హత్య చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూఈఈయూ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ విద్యుత్ ఎస్‌ఈ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొల్చారం మండలం అంసాన్‌పల్లి సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజెన్ నరేశ్ హత్యకు గురి కావడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి విద్యుత్ సంస్థ నుంచి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు నాయకులు స్వామి, నర్సింహులు, యాదగిరి, ఫాసి, భాను, సురేశ్, రాములు, మల్లేశ్, గౌరి శంకర్, పృథ్వీ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసు నిందితుల అరెస్టు

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు రిమాండ్



మాట్లాడుతున్న సీఐ అనీల్‌కుమార్

జోగిపేట(అందోల్): హత్య కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అందోలు మండలం అల్మాయిపేట గ్రామంలో జరిగిన భూ వివాదం విషయంలో వరుసకు మామను అల్లుడు చంపిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి గఫార్ అనే వ్యక్తి తానే చంపినట్లు పోలీసులకు లొంగిపోయాడు. కానీ కేసు విచారణలో మరో ఐదుగురు నిందితులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బుధవారం కేసుకు సంబంధించి వివరాలను సీఐ అనీల్‌కుమార్ ఎస్‌ఐ అరుణ్ కుమార్ గౌడ్‌తో కలిసి వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన ఖమ్రొద్దీన్, అతడి కుటుంబీకులైన గఫార్, కరిష్మాబేగం, మహముబాబేగం, ఎండీ.ఖాదీర్, దూదేకుల ఆశియా బేగంలు పొలం వద్ద పనులు చేయిస్తున్నారు. అప్పటికే భూ తగాదా నడుస్తుండడంతో వారి బంధువైన మునీరొద్దీన్ అక్కడికి వెళ్లాడు. ఈ భూమిలో తమకు వాటా ఉందంటూ వారితో గొడవకు దిగాడు. మాటామాటా పెరగడంతో ఖమ్రొద్దీన్ పక్కనే ఉన్న పారతో మునీరొద్దీన్ తలపై బాధడంతో కుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న కుటుంబీకులు బండరాళ్లతో మునీరొద్దీన్ ముఖంపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇందులో గఫార్ ఒక్కడే పోలీసులకు లొంగిపోగా, మిగితావారు పారిపోయారు. వీరికోసం గాలిస్తుండగా సంగుపేట వద్ద కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా, తామే చంపామని ఒప్పుకోవడంతో రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

రెండు నెలలకు స్వగ్రామానికి..

సౌదీ నుంచి బేగంపేట వాసి మృతదేహం



కొమురయ్య (ఫైల్)

బెజ్జంకి(సిద్దిపేట): రెండు నెలల కిందట సౌదీలో చనిపోయిన ఓ వ్యక్తి మృతదేహం రెండు నెలల తర్వాత బుధవారం స్వగ్రామానికి చేరుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన చిలుముల కొమురయ్య (60) సుమారు 40 ఏళ్లుగా సౌదీలోని జిద్దాలో సూపర్ మార్కెట్‌లో పని చేస్తున్నాడు. నాలుగేళ్లకోసారి స్వగ్రామమైన బేగంపేటకు వచ్చి వెళ్లేవాడు. వీసా పరిమితి అయిపోవడంతో సూపర్ మార్కెట్ నుంచి బయటకు వచ్చి ఇంటికొస్తుండగా అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఆరోగ్యం క్షీణించగా ఆస్పత్రికి తరలిండంతో చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందాడు. వీసా గడువు పూర్తి కావడంతో స్వగ్రామానికి పంపలేదు. గల్ఫ్ బాధితుల సంక్షేమ సంఘం సభ్యులు తిరుపతి, మృతుడి కుటుంబ సభ్యులు అధికారులకు అర్జీలు పెట్టినా ఫలితం లభించలేదు. ఇటీవల గవర్నర్‌ను కలిసి విన్నవించారు. ఎట్టకేలకు రెండు నెలలకు మృతదేహం బేగంపేటకు చేరుకుంది. మృతుడికి భార్య దీప, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

అన్నను చంపిన తమ్ముడు

- వివాహేతర సంబంధం నేపథ్యంలో దారుణ హత్య
- శివ్వంపేట మండలంలో ఘటన

శివ్వంపేట(నర్సాపూర్): అన్నను తమ్ముడు దారుణంగా హత్య చేసిన ఘటన మండల పరిధి ఉసిరికపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటేశ్ (30) ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. వెంకటేశ్ పెదనాన్న కొడుకు ఎరుకలి నర్సింలు (వరుసకు తమ్ముడు) ప్రైవేట్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇద్దరి ఇళ్లు పక్కపక్కనే ఉంటాయి. తన భార్యతో అన్న వెంకటేశ్ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని నర్సింలు అనుమానం పెంచుకున్నాడు. మంగళవారం అర్ధరాత్రి నర్సింలు ఇంటికొచ్చే సమయంలో వెంకటేశ్ నరేశ్ భార్యతో ఉన్నాడు. వెంటనే ఆవేశంతో నర్సింలు వెంట తెచ్చుకున్న కత్తితో వెంకటేశ్‌ని పలుచోట్ల పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న వెంకటేశ్‌ని చికిత్స నిమిత్తం తరలించేందుకు కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి పరిశీలించగా అప్పటికే మృతిచెందాడు. ఘటనా స్థలాన్ని తూప్రాన్ సీఐ కృష్ణ పరిశీలించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మృతుడి తండ్రి ఎరుకలి నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు.

కార్మికుడి మృతదేహం లభ్యం

పరిశ్రమలో పేలిన రియాక్టర్



శ్యాంబాబు మృతదేహం

పటాన్‌చెరు టౌన్: పరిశ్రమలో రియాక్టర్ పేలిన ప్రమాదంలో కార్మికుడి మృతదేహం లభ్యమైన ఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం... ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం కు చెందిన శ్యాంబాబు(21) బతుకుదెరువు కోసం వచ్చి పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో ఉంటున్నాడు. పాశమైలారం పారిశ్రామిక వాడలోని సీఎంహెచ్ ల్యాబొరేటరీస్ పరిశ్రమలో లేబర్ కాంట్రాక్టర్ వద్ద పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు, మరో ముగ్గురికి స్వల్ప గాయాలైన విషయం తెలిసిందే. అయితే మంటలు పూర్తిగా అదుపులోకి రావడంతో బుధవారం పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించగా కూలిన గోడ కింద కార్మికుడి మృతదేహం లభ్యమైంది. మృతుడు కార్మికుడు శ్యాంబాబుగా గుర్తించి పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక డంప్ సీజ్

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక డంప్ చేశారన్న నమ్మదగ్గ సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి దాడులు చేశారు. అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సీజ్ చేసి చిన్నకోడూరు పోలీసులకు అప్పగించారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

సాక్షి
సంగారెడ్డి
గురువారం । 15 । ఫిబ్రవరి । 2024



మంజీర నది నుంచి బోనాలతో ఆలయానికి తరలి వస్తున్న భక్తులు



పంచవటి క్షేత్రం..
భక్త జనసంద్రం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రాఘవాపూర్-హుమ్నాపూర్ గ్రామాల శివారులోని పంచవటి క్షేత్రం భక్త జనసంద్రంగా మారింది. బుధవారం వసంత పంచమిని పురస్కరించుకుని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్షేత్రంలో వెలసిన శారదాదేవితో పాటు సూర్యభగవానుడు, వేంకటేశ్వర స్వామి, సాయిబాబాను దర్శించుకున్నారు. మంజీర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగాదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి కాశీనాథ్‌బాబా, ఆలయ అర్చకులు అమ్మవారికి పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో వచ్చి శారదాదేవికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాగారెడ్డి మెమోరియల్ ట్రస్టు జహీరాబాద్ తరఫున అక్షరాభ్యాసంకు సంబంధించిన కిట్లను డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి అందజేశారు. ఆయన వెంట పురుషోత్తంరెడ్డి, శివాజీ పాటిల్, మోహన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, అప్సర్ దిల్‌దార్ ఉన్నారు.



మంజీర నది వద్ద గంగాదేవికి హారతి ఇస్తున్న మహిళలు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న పోషకులు

న్యూస్‌రీల్

ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



మాట్లాడుతున్న డీఆర్డీఓ జ్యోతి

ఝరాసంగం(జహీరాబాద్): డీఆర్‌డీఓ జ్యోతి బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఝరాసంగం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం కేతకీ సంగమేశ్వర ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మారుతి విఠోభా, ఏపీఓ రాజ్‌కుమార్, ఏపీఎం బాలక్రిష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..
డీఎస్పీ రవీందర్‌రెడ్డి



డీఎస్పీ రవీందర్‌రెడ్డితో సీఐలు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డీఎస్పీగా రవీందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. డీటీసీ(డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్)లో డీఎస్పీగా విధులు నిర్వర్తించిన ఈయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ విధులు నిర్వర్తించిన పురుషోత్తంరెడ్డి మల్కాజిగిరి ఏసీపీగా వెళ్లారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. చోరీల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను అన్నిచోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షణలో ముందుంటానని తెలిపారు. అనంతరం సీఐ ప్రవీణ్‌రెడ్డి, ట్రాఫిక్ రామకృష్ణారెడ్డి, బీడీఎల్ సీఐ రవీందర్, జిన్నారం, గుమ్మడిదల సీఐలు, సబ్ డివిజన్ ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి టౌన్: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి తెలిపారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వాటిని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈమె బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సంధ్యారాణి కరీంనగర్‌కు బదిలీ అయ్యారు. లలితకుమారి గతంలో వికారాబాద్ జిల్లాలో పనిచేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జహీరాబాద్ టౌన్: మండలంలోని సత్వార్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని మన్నాపూర్ ట్రాన్స్‌కో ఏఈ సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సత్వార్, చిరాగ్‌పల్లి, బూచినెల్లి, బుర్దిపాడ్ గ్రామాల్లో కరెంట్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధ్యతల స్వీకరణ



జెడ్పీ సీఈఓతో ఉద్యోగులు

సంగారెడ్డి/ సంగారెడ్డి టౌన్: జెడ్పీ సీఈఓగా జానకిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సింలు, రాహుల్, సాయిలు, జలాల్, రమేష్, బస్వరాజ్ పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి..
జిల్లా పంచాయతీ అధికారిగా సాయిబాబా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సురేష్ మోహన్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. సాయిబాబా ఇంతకుముందు మెదక్ జిల్లాలో విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గృహజ్యోతికి కసరత్తు

- ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల గుర్తింపు
- వివరాలు సేకరిస్తున్న అధికారులు
- నేటితో ముగియనున్న గడువు
- ఇంకా పూర్తికాని ప్రక్రియ



కొండాపూర్(సంగారెడ్డి): గృహజ్యోతి పథకం అమలుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు సిద్ధమవుతోంది. లబ్ధిదారుల ఎంపికకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తోంది. క్షేత్రస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరిస్తుంది. అర్హుల వివరాలను ఈ నెల 15లోగా సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యం విధించారు. విద్యుత్ శాఖ సిబ్బంది లైన్‌మెన్లు, బిల్లింగ్ సిబ్బంది ఇంటింటికీ వెళుతున్నారు. మీటర్ ఎవరి పేరుతో ఉంది.. నెలనెలా ఎన్ని యూనిట్లు వాడుతున్నారు.. ఆధార్ కార్డు, పాత రేషన్ కార్డుల వివరాలను ఐఆర్ మెషిన్‌లో అప్ లోడ్ చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 5.18 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్నవే ఎక్కువ. విద్యుత్ అధికారుల లెక్కల ప్రకారం 3.78లక్షల కనెక్షన్లు ఉన్నాయి. వీరందరికీ గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. ప్రారంభంలో బిల్లులు నమోదు చేసే సిబ్బందితోనే ప్రత్యేకంగా యాప్‌లో నమోదు చేయించారు. బిల్లుల నమోదులో జాప్యం కావడంతో పాటు నమోదుకు సిబ్బంది నిరాకరించడంతో ప్రస్తుతం విద్యుత్ శాఖ పరిధిలోని సిబ్బందితో మరో యాప్ ద్వారా నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 15వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు ఉండడంతో గ్రామాలు, పట్టణాలలో లైన్‌మన్లు గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్నారు. ఇప్పటివరకు 1.60 లక్షల మీటర్లకు సంబంధించి వినియోగదారుల వివరాలు నమోదు చేశారు. ఇంకా 2.18 లక్షల మీటర్ల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. మీటరు ఎవరి పేరు మీద ఉంది.. వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ తదితర వివరాలను అప్‌లోడ్ చేస్తున్నారు. అదేవిధంగా ఇళ్లలో అద్దెకు ఉండే వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు విడుదల చేయగానే వెంటనే ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. వివరాల సేకరణకు గడువు నేటితో పూర్తవుతుండటంతో కొందరు వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అందరి వివరాలు తప్పక సేకరిస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.

వివరాలు సేకరిస్తున్నాం



ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం అమలులో భాగంగా జిల్లాలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నాం. ఇప్పటివరకు 1.60 లక్షల వినియోగదారుల వివరాలు సేకరించాం. ఇంకా 2.18 లక్షల కనెక్షన్ల వివరాలు సేకరించాల్సి ఉంది. వినియోగదారులు దరఖాస్తు చేయడానికి ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు. అధికారులు బిల్లులు ఇచ్చే సమయంలో మీ ఇంటి వద్దకే వచ్చి వివరాలు తీసుకుంటారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరి వివరాలు సేకరిస్తాం.

– మాధవరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ

తెల్లరేషన్ కార్డులు ఉంటేనే..

తెల్లరేషన్ కార్డులు ఉన్నవారు మాత్రమే గృహజ్యోతి పథకానికి అర్హులు. విద్యుత్ శాఖకు ఇచ్చిన యాప్‌లో ఆధార్, రేషన్ కార్డు నంబర్లతో పాటు కరెంట్ మీటర్ బిల్, మొబైల్ నంబర్, ప్రజాపాలన రశీదు నంబర్ ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఇందులో ఏది లేకపోయినా యాప్‌లో వివరాలు నమోదు కావడం లేదు.



వినియోగదారుల వివరాలు సేకరిస్తున్న విద్యుత్ అధికారులు

పరిశ్రమల్లో నిబంధనలు పాటించండి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

పటాన్‌చెరు టౌన్: పరిశ్రమల్లో నిబంధనలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా యాజమాన్యం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. మంగళవారం సీఎంహెచ్ పరిశ్రమలో జరిగిన రియాక్టర్ బ్లాస్టింగ్‌లో ఐదుగురు గాయపడగా, పక్కనే ఉన్న వనమాలి పరిశ్రమలో 28 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో ఒకరు మృతి చెందగా, ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. మరొకరు 70 శాతం కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. బుధవారం పటాన్‌చెరు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడిని మంత్రి దామోదర పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతుందని తెలిపారు.



గాయపడిన కార్మికుడితో మాట్లాడుతున్న మంత్రి దామోదర

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతీ కార్మికుడిని కాపాడుకునే బాధ్యత పరిశ్రమల యాజమాన్యంపై ఉందని చెప్పారు. ప్రమాదాలు జరిగినప్పుడు త్వరితగతిన సాయం అందించేందుకు అవసరమైతే ప్రభుత్వం తరఫున రెండు అంబులెన్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ క్రాంతి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, జేసీ మాధురి, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐలు ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అవినాష్‌గౌడ్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు



మాట్లాడుతున్న ప్రభాకర్ రావు

సంగారెడ్డి టౌన్ : జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కోర్టులో ఆయన మాట్లాడుతూ మార్చి 9న లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ లో నిర్వహించిన లోకదాలత్ లో 14,107 కేసులు పరిష్కరించామని, రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా కోర్టు 15వ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో జడ్జిలు సుదర్శన్, సునీత రవీంద్రారెడ్డి, కృష్ణార్జున, హనుమంత రావు, లావణ్య పాల్గొన్నారు.

సార్లు.. ఎవరూ రాలే!



ఆందోళన చేస్తున్న రైతులు

- తహసీల్దార్ కార్యాలయంలో కానరాని అధికారులు
- రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతుల పడిగాపులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఎప్పుడు వస్తున్నారో.. ఏ సమయంలో పోతున్నారో తెలియడం లేదు. మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయంలో ఒక్క అధికారి కూడా కనిపించడం లేదు. బుధవారం రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసిన రైతులు కార్యాలయానికి వచ్చారు. గంటలతరబడి ఎదురుచూసినా అధికారులు రాలేదు. దీంతో ఆగ్రహించిన రైతులు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఇటీవల తహసీల్దార్ సంధ్య బదిలీ కావడంతో కార్యాలయానికి రాలేదు. డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు కూడా గైర్హాజరయ్యారు. కనీసం కంప్యూటర్ ఆపరేటర్లు సైతం రాకపోవడంతో అధికారులు వస్తారో రారో చెప్పేవారు లేని పరిస్థితి నెలకొంది. విషయంపై ఆరా తీయగా సిబ్బంది అంతా సెలవులో ఉన్నట్లు తెలిసింది. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు అక్కడకు చేరుకున్నారు. అధికారులు గైర్హాజరుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆర్ఐ శ్రీనివాసులును ఫోన్లో సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

క్రీడలకు సర్కార్ ప్రోత్సాహం



కబడ్డీ క్రీడాకారులతో కాటా సుధారాణి

పటాన్‌చెరు: క్రీడలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాటా సుధారాణి అన్నారు. బుధవారం మండల పరిధి ముత్తంగిలో సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన జెర్సీ, షూస్‌ను కబడ్డీ క్రీడాకారులకు ఆమె అందించారు. ఈ జట్టు సూర్యాపేట జిల్లాలో 16వ తేదీ నుంచి 19 వరకు జరగబోయే 33వ సబ్ జూనియర్ రాష్ట్ర కబడ్డీ పోటీల్లో సంగారెడ్డి జిల్లా పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ముక్తార్ జానీ, సెక్రటరీ అనంతరెడ్డి, ఎల్లయ్య, నరేందర్, శ్రీనివాస్ గౌడ్, శివయ్య, విఠల్, ఎంపీటీసీ గోపాల్, సందీప్ యాదవ్, భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమర జవాన్లకు నివాళి



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ సైనికులు

సంగారెడ్డి టౌన్ : జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉగ్రదాడి జరిగి నేటికి ఐదేళ్లు పూర్తయ్యింది. ఆ ఘటనలో అమరులైన జవాన్లకు బుధవారం పట్టణంలోని మాజీ సైనికులు నివాళి అర్పించారు. క్యాండిలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం జవాన్లు చేసిన త్యాగం మరువలేనిదని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సభ్యులు కిష్టయ్య, మైఖేల్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును చూపుతున్న నాయకులు

ప్రభుత్వ భూమిలో అక్రమంగా రోడ్డు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని 1002 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారని బుధవారం స్థానిక నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా నరేష్, ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, రమేష్ మాట్లాడుతూ.. ఊట్ల గ్రామశివారులోని ఫాంహౌజ్‌లకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణాన్ని తొలగించాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూములను కాపాడేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

వైకుంఠపురంలో కల్యాణోత్సవం

పట్టణ శివారులోని వైకుంఠపురం ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. - సంగారెడ్డి టౌన్



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు